గ్రామ్స్ - "ఏపి ఫిలింస్"

ఫాక్స్ నెం. 040-23540980
ఫోన్ నెంబర్స్ - 23607882/883/902

# ఆంధ్రప్రదేశ్ చలనచిత్ర వాణిజ్య మండలి

డా॥ డి. రామానాయుడు బిల్డింగ్ కాంప్లెక్స్, ఫిలింనగర్,
జూబ్లీహిల్స్, హైదరాబాద్ - 500 096.

సర్కులర్ నెం. / 2009-10

తేది. 25-06-2010

డియర్ మెంబర్స్,

విషయం:- 2010-2011 సంవత్సరమునకు ఆంధ్రప్రదేశ్ చలన చిత్ర వాణిజ్యమండలి కార్యవర్గ సభ్యులు మరియు మండలి నాలుగు విభాగముల కార్యనిర్వాహక సభ్యుల ఎన్నికల నిర్వహణ కార్యక్రమం.

* * * *

ఆంధ్రప్రదేశ్ చలన చిత్ర వాణిజ్య మండలి 26-5-2010 తేదిన జరిగిన కార్యవర్గ సమావేశములో తీసుకున్న నిర్ణయం ప్రకావరం మండలి ఎన్నికలు మరియు సర్వసభ్య సమావేశము (General Body Meeting) 25-7-2009 (ఆదివారం) తేదీన హైదరాబాద్‌లో జరుగును. ఆ ప్రకారము ఈ క్రింది పొందుపరిచిన కార్యక్రమ వివరములు సభ్యులందరూ గమనించగలరు.

| | | | |
|---|---|---|---|
| 1. | పూర్తి చేయబడిన నామినేషన్‌లు స్వీకరించు తేది | : | 05-7-2010 (సోమవారం) నుండి 10-7-2010 (శనివారం) మధ్యాహ్నం 1:00 లోపల హైదరాబాద్ కార్యలయమునకు చేరవలయును. |
| 2. | సకాలంలో అందిన నామినేషన్లు పరిశీలించి | : | 10-7-2010 (శనివారం) సాయంత్రం 1.00 గంటల తదుపరి ధృవీకరించిన అభ్యర్థులను ప్రకటించుట. |
| 3. | ధృవీకరించిన అభ్యర్థుల జాబితా వివరములు | : | హైదరాబాద్, విజయవాడ, గుంతకల్, విశాఖపట్నం, తిరుపతి కార్యాలయములలో పొందవచ్చును. |
| 4. | అభ్యర్థులు ఎన్నిక నుండి ఉపసంహరణకు అఖరు తేదీ | : | 17-7-2010 (శనివారం) సాయంత్రం 5.00 గంటల వరకు. |
| 5. | ఉపసంహరించుకున్న అభ్యర్థుల వివరములు | : | హైదరాబాద్, విజయవాడ, గుంతకల్, విశాఖపట్నం, తిరుపతి కార్యలయములలో సాయంత్రం ఐదు గంటల తదుపరి పొందవచ్చును. |
| 6. | ఎన్నికలు జరుగు తేది. | : | 25-7-2010 (ఆదివారం) ఉదయం 8.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు నిరవధికంగా జరుగును. |

**గమనిక :**

ఎ. **i).** నామినేషన్ పత్రములు హైదరాబాద్, విజయవాడ, గుంతకల్, విశాఖపట్నం, తిరుపతి కార్యాలయముల నుండి పొందవచ్చును.

**ii).** ఫ్యాక్స్ ద్వారా పంపిన నామినేషన్లు, ఉపసంహరణలు ఆమోదించబడవు. ఉపసంహరణలు హైదరాబాద్ నిర్ణీత గడువులోగా పంపవలెను.

బి. సభ్యులు ఛాంబరుకు ఏమైనా బకాయిలు ఉన్నచో, ఓటు హక్కు వినియోగించుటకు / ఎన్నికలలో పోటీచేయుటకు అనర్హులు. కావున అటువంటి బకాయిలను వెంటనే చెల్లించవలసిందిగా సూచించడమైనది

(ఐ. సుజాత)
ఎన్నికల కార్యనిర్వహణధికారి

(కె.సి. శేఖర్‌బాబు)(టి.సాయిసూర్యప్రసాద్)
గౌరవ కార్యదర్శులు

# ఆంధ్రప్రదేశ్ చలనచిత్ర వాణిజ్య మండలి

డా॥ డి. రామానాయుడు బిల్డింగ్ కాంప్లెక్స్, ఫిలింనగర్,
జూబ్లీహిల్స్, హైదరాబాద్ - 500 096.

సర్క్యులర్ నెం. / 2009-10 తేదీ. 25-6-2010

డియర్ మెంబర్స్,

విషయం:- ఆంధ్రప్రదేశ్ చలనచిత్ర వాణిజ్య మండలి 31వ సర్వసభ్య సమావేశము మరియు చలనచిత్ర వాణిజ్య మండలి నాలుగు విభాగములకు కార్యనిర్వాహక సభ్యుల ఎన్నిక గురించి.

ది. (ఆదివారం) 25-7-10న సాయంత్రం అయిదు గంటలకు ఆంధ్రప్రదేశ్ చలనచిత్ర వాణిజ్య మండలి, హైదరాబాదు కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ చలనచిత్ర వాణిజ్య మండలి 31వ సర్వసభ్య సమావేశం ( General Body Meeting ) జరుగుననియు అందు ఈ దిగువ పేర్కొన్న చర్చనీయాంశములు చర్చించబడుననియు ఇందు మూలముగా తెలియపరచుచున్నాము.

## చర్చనీయాంశములు

1. 26-07-09 హైదరాబాద్‌లో జరిగిన చలనచిత్ర వాణిజ్య మండలి 30వ సర్వసభ్య సమావేశములో జరిగిన విషయసంగ్రహమును ఆమోదించుట.
2. కార్యవర్గపు 2009-10 సంవత్సరపు వార్షిక నివేదికను ఆమోదించుట.
3. 2009-10 సంవత్సరపు మండలి జమ ఖర్చు లెక్కలను పరిశీలించి ఆమోదించుట.
4. ఎన్నికల కార్యనిర్వాహణాధికారిచే 2009-10 సంవత్సరమునకు ఎన్నికైన మండలి కార్యవర్గ సభ్యులు మరియు మండలి నాలుగు విభాగములు కార్యనిర్వాహక సభ్యుల ఎన్నిక ఫలితములను ప్రకటించుట.
5. సర్వసభ్య సమావేశం అధ్యక్షులు, క్రొత్తగా మండలికి ఎన్నికైన కార్యనిర్వాహక సభ్యుల నుండి 2010-2011 సంవత్సరమునకు నూతన అధ్యక్షులను, కార్యనిర్వాహకులను ఎన్నుకొనుటకునూ, మరియు మండలి నాలుగు విభాగములకు క్రొత్తగా ఎన్నికైన కార్యనిర్వాహక సభ్యుల నుండి ఆ నాలుగు విభాగములకు తమ తమ అధ్యక్షులను, కార్యనిర్వాహకులను ఎన్నుకొనుటకుగాను వ్యవధినిచ్చుచూ సమావేశమును అధ్యక్షులు వాయిదా వేయుట.

## విరామం తరువాత

6. తిరిగి ప్రారంభమైన సర్వసభ్యసమావేశములో 2010-2011 సంవత్సరమునకు చలనచిత్ర వాణిజ్య మండలికి ఎన్నికైన నూతన అధ్యక్షులను మరియు కార్యనిర్వాహకులను, మండలి నాలుగు విభాగములు (ప్రదర్శకులు, పంపిణీదారులు, నిర్మాతలు, స్టూడియోలు)కు ఎన్నిక అయిన నూతన అధ్యక్షులను కార్యనిర్వాహకులను విరమించుచున్న (రిటైరింగ్) అధ్యక్షులు ప్రకటించుచూ వారిని సభకు పరిచయం చేయుట. ఆంధ్రప్రదేశ్ చలనచిత్ర వాణిజ్య మండలి 2010-2011 సంవత్సరమునకు నూతనముగా ఎన్నుకోబడిన అధ్యక్షులు సమావేశం తదుపరి కార్యక్రమ నిర్వాహణా బాధ్యతను స్వీకరించుట.
7. 2010-2011 సం॥నకు న్యాయ సలహాదారును (లీగల్ అడ్వయిజరు) నియమించుట.
8. 2010-2011 సం॥నకు జమ, ఖర్చు లెక్కల తనిఖీదారులను (ఆడిటర్సు) మరియు అంతర్గత ఆడిటర్స్‌ని నియమించుట.
9. 2010-2011 సం॥నకు ఆదాయ, వ్యయముల అంచనా పట్టికను ఆమోదించుట.
10. 2010-2011 సం॥నకు ఎన్నికైన గౌరవ కోశాధికారి మరియు గౌరవ కార్యదర్శులకు హైదరాబాదు, విజయవాడ కార్యాలయములను మరియు గుంతకల్, విశాఖపట్నం, తిరుపతి మండలి కార్యాలయములను నిర్వహించుటకు ఎన్నికైన గౌరవ సంయుక్త కార్యదర్శకులకును, గౌరవ కోశాధికారికినీ మండలి బ్యాంకు ఖాతాలను నడుపుటకు అధికారం ఇచ్చుట.
11. ప్రతిపాదించిన తీర్మానములు ఉన్నచో చర్చించుట.
12. ఆంధ్రప్రదేశ్ చలనచిత్ర వాణిజ్య మండలికి మాసపత్రికకు (జర్నల్)కు సంపాదకులు, ముద్రణాపకులు మరియు ప్రచురణ కర్తను నియమించుట.
13. అధ్యక్షుల అనుమతితో యితర విషయములను చర్చించుట.

ఇట్లు
**ఆంధ్రప్రదేశ్ చలనచిత్ర వాణిజ్య మండలి**
**(కె.సి. శేఖర్‌బాబు)(టి.సాయినార్యప్రసాద్)**
గౌరవ కార్యదర్శులు